క్లుప్తంగా

రైతు దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

నర్సంపేట : నేడు (శనివారం) రైతు దినోత్సవాన్ని నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. ప్రజలు ఎడ్లబండ్లు, డప్పు చప్పుళ్లతో గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి రైతు వేదికల వద్ద వేడుకలు జరుపుకోవాలని రైతులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులకు సూచించారు.

ఎదురెదురుగా రెండు లారీలు ఢీ

రాయపర్తి : ఎదురెదురుగా వచ్చిన రెండు లారీలు ఢీకొట్టుకోగా ఒక్కరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని మైలారం గ్రామ శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. మైలారం ఐకేపీ సెంటర్‌కు వస్తున్న ఓ లారీ, వరంగల్ వైపు వెళ్తున్న మరో లారీ ఢీకొట్టుకున్నాయి. దీంతో ఐకేపీ సెంటర్‌కు వస్తున్న లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

పేద వధువుకు సర్పంచ్ దంపతుల సాయం

గీసుకొండ : మండలంలోని ఊకల్ హవేలి గ్రామానికి చెందిన మేడ సుకన్యకు వివాహం సందర్భంగా సర్పంచ్ మొగసాని నాగదేవత సంపత్ దంపతులు శుక్రవారం రూ.10 వేల సాయం అందించారు. సుకన్య తండ్రి గతంలో చనిపోయాడు. సుకన్యకు వివాహం చేయడానికి ఆమె తల్లి ఆర్థిక ఇబ్బందులు పడుతుండగా సర్పంచ్ దంపతులు అండగా నిలిచారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నపెల్లి కుమారస్వామి, దక్క రమ్య, గద్దమీది దనుంజయ, మండల సదానందం, పోషాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి



ఖానాపురం : రామాలయ, శివాలయ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆ ఆలయాల కమిటీల బాధ్యులు వెన్ను పూర్ణచందర్, రాజేశ్వర్‌రావు కోరారు. ఈ మేరకు మండలంలోని ధర్మరావుపేటలోని ఆలయం వద్ద మహోత్సవాల కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పూర్ణచందర్, రాజేశ్వర్‌రావు మాట్లాడారు. ఈనెల 8, 9, 10వ తేదీల్లో విగ్రహాల ప్రతిష్ఠ, మహాకుంకుమాభిషేకం, ధ్వజస్తంభాల స్థాపన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ విజాకర్‌రావు, సమ్మయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



ఖానాపురం : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తోందని బుధరావుపేట సర్పంచ్ కాస ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మండలంలోని ఆ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన బడిబాట ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రజలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను అత్యున్నతంగా తీర్చిదిద్దుతోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యున్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని చెప్పారు. విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన అందుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుభాన్‌బీ, హెచ్‌ఎం శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట



వర్ధన్నపేట : తమ ప్రేమను పెద్దలు అంగీకరించలేదంటూ తమకు రక్షణ కల్పించాలని కోరుతూ ఓ ప్రేమ జంట పోలీసులను శుక్రవారం ఆశ్రయించింది. వివరాలిలా.. మండల కేంద్రంలోని దళిత కాలనీకి చెందిన కంజర్ల రాజు, పసునూరి శ్రావణి కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. ఈ క్రమంలో తమ ప్రేమను అంగీకరించి పెళ్లి చేయాలని వారు కోరగా పెద్దలు అంగీకరించలేదు. దీంతో వారు కరీంనగర్ జిల్లా పరిధిలోని మానకొండూరు మండలంలోని కొత్తగట్టు ఆలయంలో శుక్రవారం పెళ్లి చేసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు చేరుకుని గోడు వెళ్లబోసుకున్నారు. ఎస్సై రామారావు ఇరువురి తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిచి కౌన్సెలింగ్ చేసి పంపించారు.



నర్సంపేట : క్యాంప్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



వర్ధన్నపేట : అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అరూరి రమేశ్



నల్లబెల్లి : జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాల వేస్తున్న ఎంపీపీ ఊడుగుల సునీత



రాయపర్తి : అమరవీరుల స్తూపం దగ్గర జెండా వందనం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



చెన్నారావుపేట : పీహెచ్‌సీలో జెండా వందనం చేస్తున్న డాక్టర్, సిబ్బంది

ఘనంగా ఆవిర్భావ వేడుకలు

నర్సంపేట, వర్ధన్నపేట, పరకాల నియోజకవర్గాల్లో ఊరూరా దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ, తదితర పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలు ఎగరేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, స్వచ్ఛంద సంస్థల్లో కార్యక్రమాలు చేపట్టారు.

–సాక్షి నెట్‌వర్క్



సంగెం : ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కళావతి



గీసుగొండ : జెండా ఎగరేస్తున్న సర్పంచ్



ఖానాపురం : జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్



పర్వతగిరి : జెండా ఎగరేస్తున్న ఎర్రబెల్లి స్వర్ణ



నెక్కొండలో..



ఖానాపురంలో..



నర్సంపేట రూరల్ : ప్రభుత్వ ఆస్పత్రిలో..



దుగ్గొండిలో..



నర్సంపేట : పాలాభిషేకం చేస్తున్న నాయకులు



దుగ్గొండిలో..



చెన్నారావుపేటలో..

కుంటల అభివృద్ధితో ఆర్థిక భరోసా

నెక్కొండ : కుంటలను అభివృద్ధి చేసుకుంటే సాగు, తాగునీటి ఎద్దడిని నివారించుకోవడంతోపాటు రైతులకు ఆర్థిక భరోసా లభిస్తుందని 'ఆజ్ కా అమృత్ సరోవర్' పథకం కేంద్ర బృందం సభ్యుడు, ఆర్‌ఎల్ డైరెక్టర్ రాఘవేంద్ర ప్రతాప్‌సింగ్ తెలిపారు. అన్నారు. ఆ పథకం కింద ఎంపికైన మండలంలోని వెంకటాపురం గ్రామ శివారులోని పులికుంటను సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం ఆయన సందర్శించి మాట్లాడారు. నిరుపయోగంగా ఉన్న కుంటలను ఉపాధి హామీ పథకం కింద అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. గతంలో నిరూపయోగంగా ఉన్న పులికుంటలో పూడిక తీసి, అభివృద్ధి పనులు చేపట్టగా కుంట విస్తీర్ణం ఎంత?, ఎంత ఉపాధి కూలీలు లబ్ధి పొందారు?, ఎందరు రైతులకు ఉపయోగకరంగా ఉందన్న విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సారెస్పీ డీబీఎం 48తో కుంటను నింపితే 60 ఎకరాల భూమి సాగులోకి రానుందని అధికారులు ఆయనకు వివరించారు. మత్స్యకార్మికులు జీవనోపాధి పొందనున్నారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ జి.కుమార్, ఎంపీటీసీ గుండవరం అపర్ణ, గ్రామ కార్యదర్శి సరస్వతి, రాష్ట్ర పంచాయతీరాజ్ అభివృద్ధి డిప్యూటీ ఇంజనీర్లు నాగభూషణం, మహేందర్‌రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ సంపత్‌రావు, అడిసనల్ డీఆర్‌డీఏ పీడీ వసుమతి, ఏపీడీ సాయిచరన్, ప్లాంటేషన్ మేనేజర్ ఇటుకాల రమేష్, ఐకేపీ ఏపీడీ శ్రీనివాస్, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, ఏపీఓ జాకబ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాఘవేంద్ర ప్రతాప్‌సింగ్

రక్తదానంతో మరొకరికి ప్రాణదానం



ఆస్పత్రిలో రక్తదాతలకు సర్టిఫికెట్ అందిస్తున్న డాక్టర్ మనోజ్‌లాల్



రక్తదాతలతో ఆర్‌ఎంఓ మనోజ్‌లాల్, సంఘమిత్ర ఆర్గనైజేషన్ ప్రతినిధులు

నర్సంపేట రూరల్ : రక్తదానం చేస్తే మరొకరికి ప్రాణదానం చేసినట్లేనని స్థానిక ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ మనోజ్‌లాల్ తెలిపారు. నర్సంపేట ఆ ఆస్పత్రిలోని బ్లడ్ బ్యాంక్‌లో శుక్రవారం నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో పలువురు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా దాతలకు సూపరింటెండెంట్ మనోజ్‌లాల్ సర్టిఫికెట్లు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంఘమిత్ర' ఆధ్వర్యంలో..

నర్సంపేట : నర్సంపేటకు చెందిన సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్, వరంగల్‌కు చెందిన యువ నేతాజీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆస్పత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో జిల్లా ఆస్పత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ జి.మనోజ్‌లాల్ మాట్లాడారు. రక్తదానం చేయడాన్ని సామాజిక బాధ్యతగా అభివర్ణించారు. కార్యక్రమంలో సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గొంగళ్ల అశోక్, అధ్యక్షుడు తోట రవి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ తేజస్వి, యువ నేతాజీ ఫౌండేషన్ అధ్యక్షుడు కొత్తకొండ అరుణ్‌కుమార్, బ్లడ్ మోటివేటర్, కానిస్టేబుల్ కన్నె రాజు, భార్గవ్, నాగరాజు, సంతోష్, ప్రణయ్, రాకేష్, ప్రదీప్‌కుమార్, రాజేష్, సాగర్, చంద్రశేఖర్, రాంచరణ్ పాల్గొన్నారు.

టెన్త్ టాపర్లకు అభినందనలు



సంగెం : విద్యార్థినులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు, తదితరులు



చెన్నారావుపేట : విద్యార్థులను సత్కరిస్తున్న ప్రవీణ్, తదితరులు

సంగెం : మండలంలోని మొండ్రాయి గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో టెన్త్ ఫలితాల్లో టాపర్లుగా నిలిచిన బందెల శ్రీనిక (9.7 జీపీఏ), రిషిత (9.3 జీపీఏ)లను ఉపాధ్యాయ బృందం శుక్రవారం అభినందించింది. ఈ సందర్భంగా శ్రీనిక, రిషితలకు ప్రధానోపాధ్యాయురాలు కె.విజయ పూలబొకే అందించి ఆశీర్వదించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడారు. భవిష్యత్‌లో ఉన్నత విద్యను అభ్యసించి మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించి సమాజంలో అత్యున్నత స్థాయికి ఎదిగి పాఠశాల, తల్లితండ్రుల కీర్తిప్రతిష్ఠలు ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ మడత కేశవులు, సర్పంచ్ గూడ కుమారస్వామి, ఎంపీటీసీ రాణి మొగిలి, నాయకులు వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన టెన్త్ టాపర్లను పే బ్యాక్ టూ విలేజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్లు బర్ల ప్రవీణ్, మాదారపు కళ్యాణ్ మాట్లాడారు. టెన్త్‌లో నాంపెల్లి హర్షవర్ధన్ 9.7, మల్లం అశ్విత 9.7, కనుకుల అమూల్య 9.5, కనుకుల వైష్ణవి 9.5, నాంపెల్లి అర్చన 9.3, కైతోజు సన్నీ 9.0, జంగిలి మణి 9.0 గ్రేడ్ సాధించడం అభినందనీయమని తెలిపారు. అనంతరం టాపర్లకు మెమోంటోలు అందించి సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాదారపు భాస్కర్, ఉపసర్పంచ్ బూర్గు రాజశేఖర్, ఎంపీటీసీ పరకాల లక్ష్మీ, రాజన్న, మాదారపు శ్రీనివాస్, మెడబోయిన కుమారస్వామి, మంద యాకాంబ్రం, రాకం వేణు, నరేష్, మల్లం సాగర్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ

రాయపర్తి : కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ తెలిపారు. మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన ఆ పార్టీ కార్యకర్త పాల సుధాకర్ గౌడ్ ఇటీవల తాటిచెట్టు పైనుంచి పడి మృతి చెందగా బాధిత కుటుంబానికి మంజూరైన రూ.2 లక్షల పార్టీ సభ్యత్వ బీమా చెక్కును శుక్రవారం ఆయన అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యా నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, నాయకులు చిర్ర మల్లయ్య, చెరుకూరి నాగేశ్వర్‌రావు, మచ్చ కుమారస్వామి, ఊగ మునీత, కుందూరు విక్రమ్‌రెడ్డి, వల్లపు కుమార్, సురేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, బూడిద రవి, తదితరులు పాల్గొన్నారు.



బీమా చెక్కు అందజేస్తున్న లక్ష్మీనారాయణ

డ్రైవర్ నిర్లక్ష్యం.. ఇంట్లోకి దూసుకెళ్లిన కారు

నర్సంపేట రూరల్ : డ్రైవర్ నిర్లక్ష్యంతో ఓ ఇంట్లోకి కారు దూసుకెళ్లింది. ఆ ఇంటి ఆవరణలోని మరుగుదొడ్డిని ఢీకొట్టింది. ఈ ఘటన నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. చెన్నారావుపేట మండలానికి చెందిన కంది విజయ్‌పాల్‌రెడ్డి అతివేగంగా కారు నడపడంతో అది ప్రమాదవశాత్తు మహేశ్వరంలోని భూక్య సరోజన ఇంటి ఆవరణలోకి దూసుకెళ్లి మరుగుదొడ్డిని ఢీకొట్టింది. ఆ సమయంలో మరుగుదొడ్డిలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

బాధిత కుటుంబాలకు చెక్కుల అందజేత



చెక్కు అందజేస్తున్న సాదిక్, తదితరులు

నర్సంపేట రూరల్ : మండలంలోని మాదన్నపేట గ్రామానికి చెందిన సుంచ రాములు, గిరబోయిన ఎల్లస్వామి ఇటీవల మృతి చెందగా వారు స్థానిక పురుషుల పొదుపు సంఘంలో సభ్యులు కావడంతో బాధిత కుటుంబాలకు రూ.1.30 లక్షల చెక్కులను సమితి అధ్యక్షుడు సాదిక్ పాషా, సంఘ అధ్యక్షుడు అనుమాల రమేష్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు గిరబోయిన రాజేందర్, పాలకవర్గ సభ్యులు కలవచర్ల లింగాచారి, మొలుగూరి ఐలయ్య, పోలబోయిన నూతన్‌కుమార్, మారపాక రమేష్, దూడెల సతీష్, శ్రీనివాస్, దొంతరబోయిన రాజు, దండు రాంరాజ్, కొప్పుల రాము, గంధం సుధాకర్, సంఘం గణకులు దుర్గారావు పాల్గొన్నారు.

నేటి ధర్మయుద్ధ మహాసభ వాయిదా



మాట్లాడుతున్న డాక్టర్ వెంకటేశ్వర్లు

నర్సంపేట : నర్సంపేట దళిత ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నేడు (శనివారం) తలపెట్టిన ధర్మయుద్ధ మహాసభను అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు కన్వీనర్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌజ్‌లో దళిత ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ నూతన భవనాన్ని మహబూబాబాద్ రోడ్డులో ఉన్న సర్వే నంబర్ 121లోని ప్రభుత్వ భూమిలో నిర్మించాలని తలపెట్టినట్టు తెలిపారు. సభ తేదీని మళ్లీ ప్రకటిస్తామని చెప్పారు. సమావేశంలో జేఏసీ కోకన్వీనర్ కల్లెపల్లి ప్రణయ్‌దీప్, నాయకులు గుంటి వీరప్రకాశ్, కోట డేవిడ్, సాంబరాతి మల్లేషం, తడుగుల విజయ్, శ్రీకాంత్, బోయిని నారాయణ, గంజి లక్ష్మినారాయణ, అందె రవి, గునిగంటి ఈశ్వర్, గొర్రె సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంసీపీఐ(యూ) నాయకులు

నర్సంపేట రూరల్ : మండలంలోని మాదన్నపేట ఎంసీపీఐ(యూ) ప్లీనరీ సమావేశాల వాల్‌పోస్టర్లను ఆ పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈనెల 4, 5, 6 తేదీల్లో నర్సంపేటలో నిర్వహించనున్న ప్లీనరీ సమావేశాలకు నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గాదెగోని బాబు, పెద్ద సాంబయ్య, మల్లారి ఐల్లయ్య, ఆకుల రాజేందర్, కొత్తకొండ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణనంది అవార్డు గ్రహీతకు సన్మానం



నర్సంపేట : పట్టణానికి చెందిన రాంబాబు గాన మాధుర్యంతో దేశ విదేశాల్లో ప్రదర్శనలు ఇచ్చి స్వర్ణ నంది జాతీయ అవార్డును అందుకోగా ఆయన్ను సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్, విశ్రాంత ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. మెమోంటో అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఎర్ర జగన్‌మోహన్‌రెడ్డి, ట్రెజరర్ ఎం.లక్ష్మణ్‌బాబు, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.ఈశ్వరమూర్తి, రాజు, జి.లింగయ్య, ఐలుమల్లు, వడ్లకొండ సాంబయ్య, కోదాటి వీరస్వామి, శీలం సత్యనారాయణ, పుల్లూరి స్వామి, పి.భూపాల్‌రెడ్డి, రామగోని సుధాకర్, కొమురయ్య, టి.యాకయ్య, నాగేందర్, కె.పూర్ణచందర్‌రావు, సీనియర్ సిటిజన్స్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.